# రోడ్డు పనులకు మోక్షమెప్పుడో..!

- నిధులు మంజూరై ఏడాదైనా ప్రారంభం కాని జీజీ నడ్కుడ రోడ్డు పనులు
- ముందుకురాని కాంట్రాక్టర్





అధ్వానంగా మారిన జీజీ నడ్కుడకు వెళ్లే రోడ్డు

**డొంకేశ్వర్:** మండలంలోని నూత్‌పల్లి నుంచి జీజీ నడ్కుడకు వెళ్లే రోడ్డు పనులు ప్రారంభానికి నోచుకోవడం లేదు. ప్రభుత్వం ఆర్‌అండ్‌బీ శాఖకు రూ.3.20కోట్లు మంజూరు చేసి ఏడాది అవుతున్నా టెండరు దక్కించుకున్న కాంట్రాక్టర్ పనులు చేపట్టడం లేదు. దీంతో అధ్వాన్నంగా మారుతున్న రోడ్డుపై ప్రయాణం చేయడం ప్రజలకు కష్టంగా మారింది. సుమారు మూడు కిలో మీటర్లు ఉన్న రోడ్డు మీద అడుగడుగునా గుంతలే కనిపిస్తున్నాయి. జీజీ నడ్కుడతో పాటు గాదేపల్లి, చిన్నయానం గ్రామాల ప్రజలకు రాకపోకలు ఇదే ప్రధాన రోడ్డు. ఒక్కోసారి అత్యవసర పరిస్థితి ఉంటే దూరమైనా అన్నారం–డొంకేశ్వర్ రోడ్డు గుండా ప్రయాణాలు సాగిస్తున్నారు. ఎస్సారెస్పీ బ్యాక్ వాటర్‌ను సందర్శించడానికి వాహనాల్లో వచ్చిన వారికి కూడా జీజీ నడ్కుడ రోడ్డుతో ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు వేయాలని నడ్కుడ, గాదేపల్లి వాసులు ఇటీవల ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. కానీ సమస్య ఇంత వరకు పరిష్కారం కాలేదు. టెండరు దక్కించుకున్న కాంట్రాక్టర్‌కు పాత బకాయిలు రాకపోవడంతోనే కొత్త పనులు ప్రారంభించడం లేదని తెలుస్తోంది. ఐతే.. ఇటీవల రోడ్డు పరిశీలన జరిగిందని, పనులు త్వరగా ప్రారంభమయ్యేలా చూస్తామని ఆర్‌అండ్‌బీ ఏఈ రఘు 'సాక్షి'తో పేర్కొన్నారు.

### వాహనాలు నడపలేని పరిస్థితి



జీజీ నడ్కుడతో పాటు గాదేపల్లి, చిన్నయానం గ్రామాలకు వెళ్లడానికి ఇదే ప్రధాన రోడ్డు. కొన్నేళ్ల క్రితం వేసిన బీటీ రోడ్డు పూర్తిగా పాడైపోయింది. గుంతలు, కంకర తేలి అధ్వాన్నంగా మారింది. దీంతో ఈ రోడ్డుపై వాహనాలను నడపలేకపోతున్నాం. నిత్యం ప్రయాణాలు చేసే మాలాంటి ఆటో డ్రైవర్లకు కష్టంగా ఉంటోంది. ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి రోడ్డును త్వరగా వేయించాలి.

– హన్మాండ్లు, ఆటో డ్రైవర్, గాదేపల్లి

# ఎన్నికల్లో గెలుపునకు కృషి చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

**పెర్కిట్:** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆలూర్ మండల కేంద్రంలో గురువారం కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి పొద్దుటూరి వినయ్‌రెడ్డి అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఇస్తున్న హామీలను, నెరవేరుస్తున్న హామీలను ప్రజలకు చేరే విధంగా కృషి చేయాలన్నారు. సమావేశంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజారెడ్డి, ఆర్మూర్ ఏఎంసీ చైర్మన్ సాయిబాబా గౌడ్, వైస్ చైర్మన్ విఠం జీవన్, నాయకులు మార చంద్రమోహన్, ఏబీ చిన్నా, యాల్ల సాయారెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఆలూర్, ఆర్మూర్ మండలాల అధ్యక్షులు ముక్కెర విజయ్, చిన్నా రెడ్డి, మహిపాల్, భూమేశ్ రెడ్డి, రవి ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

## సాంకేతిక విద్యతోనే ఉద్యోగాలు



**మాక్లూర్:** సాంకేతిక విద్యకు ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉంటాయని విజయ్ రూరల్ ఇంజినీరింగ్ కళాశాల చైర్మన్ నరేందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని దాస్‌నగర్‌లో ఉన్న విజయ్ రూరల్ ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం నిర్వహించిన ఫ్రెషర్స్ డే కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. ప్రస్తుత పరిస్థితిలో విద్యార్థులు సాంకేతిక విద్యకే అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. ప్రతి విద్యార్థి క్రమ శిక్షణతో ఉండి శ్రద్ధతో చదువు కోవాలన్నారు. ఆటపాటలతో సరదాగా గడిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గణేశ్, కె విక్రం, సురేశ్, శ్రీకాంత్, పాల్గొన్నారు.

## విద్యార్థులు కష్టపడి చదవాలి



**ఆర్మూర్‌టౌన్:** విద్యార్థులు కష్టపడి చదివితే అనుకున్న లక్ష్యాన్ని సాధించగలుగుతారని ఆర్మూర్ రోటరీ క్లబ్ అధ్యక్షుడు రజనీశ్ కిరాడ్ అన్నారు. పట్టణంలోని తెలంగాణ సాంఘీక సంక్షేమ మహిళ గురుకుల డిగ్రీ కళాశాలలో గురువారం రోటరీ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరం నిర్వహించారు. విద్యతోనే ఉన్నత భవిష్యత్తు కలిగి ఉందన్నారు. అనంతరం వైద్యులు విద్యార్థినులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో వసంతకుమారి, హనుమంత్‌రెడ్డి, ప్రణతి, రాస ఆనంద్, పుష్పాకర్‌రావు, చంద్రిక, సిబ్బంది పాల్గొన్నారు.

# పీసీసీ అధ్యక్షుడిని కలిసిన కాంగ్రెస్ నేతలు



పీసీసీ అధ్యక్షుడితో కాంగ్రెస్ నేతలు

**ఆర్మూర్‌టౌన్:** పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్‌ను హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో పీసీసీ ప్రచార కమిటీ సభ్యుడు కె వెంకటేశ్, ఆర్మూర్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మీసాల రవి గురురవారం మర్యాద పూర్వకంగా కలిశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల వ్యూహాలు, నియోజకవర్గంలో ఖాళీగా ఉన్న నామినేటెడ్ పోస్టుల భర్తీ, పార్టీలో సంస్థాగత పదవుల భర్తీ వంటి అంశాలపై చర్చించినట్లు వెంకటేశ్ పేర్కొన్నారు. కులగణనపై ప్రజల స్పందన, ప్రభుత్వ పని తీరు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు గురించి మహేశ్‌కుమార్ గౌడ్ వారిని అడిగి తెలుసుకున్నారన్నారు. ప్రతిపక్షాలు ప్రభుత్వంపై చేస్తున్న అసత్య ఆరోపణలను తిప్పికొట్టాలని, ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.

# సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత



జాన్కంపేట్‌లో చెక్కు అందజేస్తున్న నాయకులు

**వేల్పూర్/ మాక్లూర్:** వేల్పూర్ మండలం జాన్కంపేట్‌లో గూండ్ల ప్రవీణ్‌కు మంజూరైన రూ. 56 వేల సీఎంఆర్‌ఎఫ్ చెక్కును స్థానిక కాంగ్రెస్ నాయకులు గురువారం అందజేశారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రంగు అనిల్‌గౌడ్, నాయకులు జేమ్స్ గంగారెడ్డి, సోమ నరసింహారెడ్డి, సొాద శ్రీనివాస్, కిశోర్‌గౌడ్, వినోద్, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాక్లూర్ మండలంలోని గుంజ్లి గ్రామానికి చెందిన నాగరాజుకు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కును కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు చామంతుల శ్రీనివాస్ అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ గంగన్న, సలీం, జింక నరేశ్, నవాతే నవీన్, గోపు ఆంజనేయులు, కలీం కార్యకర్తలు పాల్గొన్నారు.

**నందిపేట్‌లో..**

**నందిపేట్:** నందిపేట్ మండలం ఉమ్మెడ గ్రామానికి చెందిన మేదరి మురళికి మంజూరైన రూ. 25వేల సీఎంఆర్‌ఎఫ్ చెక్కును కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మంద మహిపాల్ అందజేశారు. కార్యక్రమంలో ముత్యం, దూడ వెంకటేశ్, ఓంకార్, నక్క భోజన్న, ఒడ్డె గంగాధర్, కటిక మురళి, ఎడ్డిగారి నిఖిల్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# కుక్కల బెడదను నివారించాలి



మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

**ఆర్మూర్‌టౌన్:** ఆర్మూర్ పట్టణంలో కుక్కల బెడదను నివారించాలని కోరుతూ బీజేపీ నాయకులు మున్సిపల్ కమిషనర్‌కు గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పట్టణంలో వీధి కుక్కల బెడద తీవ్రంగా ఉందని, గత రెండు రోజులుగా ఇంటి బయట ఆడుకుంటున్న చిన్నారులపై దాడులు చేస్తున్నాయని అన్నారు. దాడిలో ఓ చిన్నారి ప్రాణాపాయ స్థితిలో చికిత్స పొందుతోందని అన్నారు. వెంటనే గాయపడిన చిన్నారులకు మెరుగైన వైద్యం అందించి నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండుల బాలు, కంచెటి గంగాధర్, జెస్సు అనిల్, దొండి ప్రకాశ్, జాగీర్దార్ శీను, ఖాందేశ్ ప్రశాంత్, తిరుపతి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్లపై హర్షం



**డొంకేశ్వర్:** రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు రిజర్వేషన్లు కల్పించడంపై హర్షం వ్యక్తం చేస్తూ గురువారం డొంకేశ్వర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు సంబురాలు నిర్వహించారు. బీసీ సెల్ నాయకులు సీఎం రేవంత్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొడిసెరం భూమేశ్ రెడ్డి, గణేశ్‌గౌడ్, నాయకులు రామకృష్ణ, సుమన్, భూమన్న, సాయన్న పాల్గొన్నారు.

## ఆడపిల్లలను విద్యకు ప్రోత్సహించాలి



**బాల్కొండ:** సమాజంలో ఆడపిల్లలను చదువుకు ప్రోత్సహించాలని బాల్కొండ మండల ప్రత్యేకాధికారిణి రసూల్‌బీ అన్నారు. గురువారం బాల్కొండ మండల కేంద్రంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బేటీ బచావో– బేటీ పడావో కార్యక్రమంపై అవగాహన కల్పించారు. సమావేశంలో తహసీల్దార్ శ్రీధర్, ఎంపీడీవో విజయ్‌భాస్కర్‌రెడ్డి, అంగన్‌వాడీ టీచర్లు, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# అందరి సహకారంతోనే అభివృద్ధి



సభలో మాట్లాడుతున్న విండో చైర్మన్ భూమ్‌రెడ్డి

**రెంజల్:** అందరి సహకారంతోనే సొసైటీ అభివృద్ధి సాధ్యమైందని చైర్మన్ భూమ్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని దూపల్లి సహకారం సంఘం మహాజన సభను చైర్మన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సీఈవో జీవన్‌రెడ్డి వార్షిక నివేదికను చదివి వినిపించారు. అనంతరం చైర్మన్ భూంరెడ్డి మాట్లాడుతూ.. అప్పుల్లో ఉన్న సొసైటీని రైతుల సహకారంతో లాభాల్లోకి తీసుకొచ్చినట్లు వివరించారు. సొంత భవనంతో పాటు గోదాం నిర్మాణానికి అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ధాన్యం కొనుగోళ్లు, ఎరువుల విక్రయం ద్వారా లాభాలు వచ్చినట్లు పేర్కొన్నారు. సమావేశంలో డైరెక్టర్లు సాయిలు, గంగాధర్, రాజారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, రవికుమార్, రాజ్‌కుమార్, వరలక్ష్మి, రైతులు పాల్గొన్నారు.

## తడి, పొడిచెత్తపై అవగాహన



**ఆర్మూర్‌టౌన్:** పట్టణంలోని జెడ్పీహెచ్‌ఎస్ రాంమందిర్ స్కూల్‌లో చెత్త నిర్వహణపై మున్సిపల్ ఆధ్వర్యంలో గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ శానిటరి ఎస్సై గజనాంద్ మాట్లాడుతూ.. విద్యార్థులకు తడి, పొడి చెత్త, సింగిల్ యూస్ ప్లాస్టిక్ నివారణ గురించి వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, మున్సిపల్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞత తీర్మానం



**బాల్కొండ:** రాష్ట్రంలో సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించి, అసెంబ్లీలో ఆమోదం పొందేలా కృషి చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి, సీఎం రేవంత్‌రెడ్డికి కాంగ్రెస్ పార్టీ నాయకులు కృతజ్ఞత తీర్మానాన్ని అందజేశారు. గురువారం బాల్కొండ మండల కేంద్రంలో తహసీల్దార్ శ్రీధర్‌కు తీర్మాన పత్రాన్ని అందించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు వెంకటేశ్‌గౌడ్, నాయకులు శ్రీనివాస్, సంజీవ్, ప్రవీణ్, అన్వర్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

### రోడ్డు పనులు ప్రారంభం

**పెర్కిట్:** ఆలూర్ మండలం మచ్చర్ల గ్రామం నుంచి నందిపేట మండలం జోర్‌పూర్ గ్రామం వరకు చేపడుతున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులను స్థానిక బీజేపీ నాయకులు గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు భూపతి రెడ్డి, లోక రామ్‌రెడ్డి, మారు గంగారెడ్డి, కట్ట సాయిరెడ్డి పాల్గొన్నారు.

### ఆలయానికి విరాళం

**మోర్తాడ్:** ఏర్గట్ల మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీవేంకటేశ్వర స్వామి ఆలయ రథానికి రూ.2లక్షల35వేలు విలువ చేసే నూతన రథ చక్రాలను కమ్మరి రాజరపు బ్రహ్మయ్య, కుమారుడు నర్సయ్య వీడీసీ సభ్యులకు విరాళంగా అందించారు. కార్యక్రమంలో వీడీసీ అధ్యక్షుడు కారుపాకల నర్సయ్య, సోమ లింగారెడ్డి, కుశ రాకేశ్, చేపూర్ సుమన్, కొట్టె రాజారెడ్డి, మల్యాల నర్సయ్య, గరిగె గంగాధర్, దండవోయిన సాయన్న, పెద్ద గంగాధర్, గడ్డం కొమురయ్య, రాజేందర్ గౌడ్, పిట్ల మధు, చిన్న లింబాద్రి, ఎండీ మన్నన్, రాగి వడ్ల నారాయణ, వాల్గోట్ నారాయణ, చిటుమల కిషన్, ముత్తెన్న, గ్రామస్తులు పాల్గొన్నారు.

**చౌడేశ్వరీ ఆలయ నిర్మాణానికి..**

**నందిపేట్:** మండలంలోని సీహెచ్ కొండూర్‌లో నూతనంగా నిర్మిస్తున్న చౌడేశ్వరీ ఆలయ నిర్మాణానికి నందిపేట మాజీ సర్పంచ్ మచ్చర్ల మల్లుబాయి సాయన్న రూ. 50 వేలు విరాళంగా అందజేశారు. ఆలయ కమిటీ చైర్మన్ దేవిదాస్‌గౌడ్, మాజీ సర్పంచ్ ప్రభాకర్‌రావు, ఎంపీటీసీ దాత్రిక రాజులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

### అంగన్‌వాడీ కేంద్రం తనిఖీ

**రెంజల్:** మండలంలోని వీరన్నగుట్టలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాన్ని గురువారం ఎంపీడీవో వెంకటేశ్‌జాదవ్ తనిఖీ చేశారు. బాలింతలు, గర్భిణుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు పౌష్టికాహారం అందించాలని టీచర్‌కు సూచించారు.

### విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలు వేయించాలి

**డొంకేశ్వర్:** పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లోని విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలు వేయించాలని మెడికల్ ఆఫీసర్ విద్యాసాగర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లకు అవగాహన కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 10వ తేదీ నుంచి 17వరకు ఉచితంగా అల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేస్తుందని తెలిపారు. ఎంఈవో రామకృష్ణ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అన్నపూర్ణ, హెచ్‌ఎం సురేశ్ కుమార్ ఉన్నారు.

**పోతంగల్‌లో..**

**పోతంగల్:** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం ఆశా కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ నెల 10న నిర్వహించనున్న జాతీయ నూలి పురుగుల నివారణకు విద్యార్థులకు, చిన్నారులకు అందించే మాత్రల పంపిణీపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డాక్టర్ అలీమొద్దీన్, హెల్త్ సూపర్‌వైజర్లు సావిత్రి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## క్లుప్తంగా

### పురాతన ఆలయ పునర్నిర్మాణానికి చర్యలు



**నవీపేట:** మండలంలోని జన్నెపల్లి గ్రామంలోని అతిపురాతన శివాలయ పునర్నిర్మాణ చర్యల్లో భాగంగా ఉమ్మడి మెదక్ జిల్లా తోగుల(రంగంపేట) పీఠాధిపతి మాధవానంద సరస్వతి స్వామి, మల్కాజ్‌గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు గురువారం సందర్శించారు. గ్రామస్తులతో ఈనెల 15న చర్చించి పునర్నిర్మాణ చర్యలకు శ్రీకారం చుడుతామని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు తెడ్డు పోశెట్టి, సంజీవ్‌రావు, వీరేందర్ రావు, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

### పార్టీ పటిష్టతకు కృషి చేయాలి

**నవీపేట:** కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు కార్యకర్తలు కృషి చేయాలని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి సూచించారు. మండల కేంద్రంలోని ఆర్‌ఆర్ గార్డెన్‌లో గురువారం ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. ఎన్నికల్లో గెలుపొందేందుకు గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న గ్రామ కమిటీల్లో చురుకైన కార్యకర్తలకు స్థానం కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజారెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### వ్యాసరచన పోటీలు

**రెంజల్:** ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గురువారం రెంజల్ హైస్కూల్ విద్యార్థులకు వ్యాచరచన పోటీలు నిర్వహించారు. బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమానికి హాజరైన ఎంఈవో అంజనేయులు మాట్లాడుతూ.. ఆడపిల్లలపై వివక్ష ప్రదర్శించవద్దని సూచించారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ సౌజన్య, బాబురావు, స్వప్న, పుష్ప, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

### శ్రద్ధగా చదువుకోవాలి

**రెంజల్:** చదువుతోనే భవిష్యత్ ఆధారపడి ఉంటుందని డాక్టరేట్ మంగల్పటి లింగం అన్నారు. రెంజల్ మండలం సాటాపూర్‌లోని ఉషశ్రీ పాఠశాల యాజమాన్యం గురువారం ఆయనను సన్మానించారు. తమిళనాడులోని హోసూర్‌లో ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో గౌరవ డాక్టరేట్‌ను అందుకున్నట్లు పాఠశాల కరస్పాండెంట్ రాజేశ్వర్‌గౌడ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా లింగం మాట్లాడుతూ.. ఉపాధ్యాయ వృత్తితో పాటు సామాజిక సేవా రంగాల్లో సేవలను అందించడం వల్లే అవార్డు వచ్చినట్లు పేర్కొన్నారు. ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

### డ్రాయింగ్‌లో శిక్షణ

**రుద్రూర్:** కోటగిరి మండల కేంద్రంలోని హైస్కూల్‌లో స్వచ్ఛంద సంస్థ హోప్ ఫర్ లైఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డ్రాయింగ్ శిక్షణ కేంద్రాన్ని కో–ఆర్డినేటర్ కొత్తపల్లి రమేశ్ గురువారం ప్రారంభించారు. 6, 7, 8 తరగతి విద్యార్థులకు ప్రతి రోజు సాయంత్రం రెండు గంటల పాటు డ్రాయింగ్‌లో శిక్షణ ఇస్తారని పేర్కొన్నారు. 40 రోజుల శిక్షణ పూర్తయిన అనంతరం సంస్థ ద్వారా సర్టిఫికెట్లు అందచేస్తామని వివరించారు.

### బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

**కమ్మర్‌పల్లి:** మండల కేంద్రంలోని గాంధీనగర్‌కు చెందిన రవి ప్రమాదవశాత్తు చెట్టుపై నుంచి కిందపడగా రెండు కాళ్లు విరిగిపోయాయి. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి సునీల్ రెడ్డి గురువారం ఆయనను పరామర్శించి రూ. 10 వేలు ఆర్థికసాయం అందజేశారు. ఉప్లూర్‌కు చెందిన సత్యనారాయణ, హాసాకొత్తూర్‌కు చెందిన ఏనుగు భూమన్న ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. నాయకులు సుంకెట రవి, పడిగెల ప్రవీణ్, రేవతి గంగాధర్, వేముల గంగారెడ్డి, నిమ్మ రాజేంద్రప్రసాద్ ఉన్నారు.

### విద్యార్థులకు అవగాహన

**ఎడపల్లి:** నేషనల్ గ్రీన్ కోర్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు గురువారం మండలంలోని అలీసాగర్ ఉద్యానవనంలో నేచర్ క్యాంప్‌లో భాగంగా ప్రకృతి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మూడు రోజుల పాటు కొనసాగే కార్యక్రమం జిల్లాలోని ఆరు ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 45మంది విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో గ్రీన్ పోర్ట్ ప్రాజెక్టు రాష్ట్ర అధికారి విద్యాసాగర్, జాన్కంపేట్ జెడ్పీ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం జోన్స్, ఉపాధ్యాయులు గగన్ కుమార్, శ్రీనివాస్, సుజాత, నగేశ్, సంతోష్, శ్రీకాంత్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### సీఎం దిష్టిబొమ్మ దహనం

**రుద్రూర్:** కోటగిరి మండల కేంద్రంలో గురువారం మాల మహానాడు ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టి ఆమోదించడంపై ధర్నా, నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో మిర్జాపూర్ సాయన్న, కాలే సాయిలు, జీవన్, జంగం సాయిలు, తుకారాం, సంజు, నగేశ్, సతీశ్, గజేందర్, గంగారాం తదితరులు పాల్గొన్నారు.

## సంక్షిప్తం

**పరిజ్ఞానాన్ని పెంపొందించేందుకు క్విజ్ పోటీలు**

**నవీపేట:** విద్యార్థులలో విషయ పరిజ్ఞానాన్ని పెంపొందించేందుకు క్విజ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు డీఈవో అశోక్ పేర్కొన్నారు. మండలంలోని జన్నెపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల హైస్కూల్ విద్యార్థులకు అన్ని సబ్జెక్టులపై క్విజ్ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈవో అశోక్, హెచ్‌ఎంలు, ఎంఆర్‌సీ రాకేశ్ తదితరులు పాల్గొన్నారు.

**పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నరేందర్**

**ఆర్మూర్:** పీడీఎస్‌యూ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ సమావేశం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం డివిజన్‌లో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్త రాష్ట్ర కమిటీ ఎన్నిక నిర్వహించగా ఆర్మూర్‌కు చెందిన నరేందర్‌ను రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా, రాష్ట్ర నాయకుడిగా అనిల్‌ను ఎన్నుకున్నారు.

**యాదగిరి సంస్మరణ సభ**

**ఆర్మూర్:** జిల్లాలో విప్లవోద్యమ నిర్మాణానికి యాదగిరి పునాదులు వేశారని, ఆయన వేసిన బాటల్లో ముందుకు నడుద్దామని సీపీఐఎంఎల్ మాస్‌లైన్ ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి దేవారం అన్నారు. ఆర్మూర్ పట్టణ కేంద్రంలోని కుమార్ నారాయణ భవన్‌లో సీపీఐఎంఎల్ మాస్‌లైన్ ఆర్మూర్ సబ్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సంస్మరణ సభ నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు బి కిషన్ ముత్తన్న, రాజన్న, గంగాధర్, సాయిలు, రమేశ్, పద్మ, సునీత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

**మహాజన సభ సమావేశం**

**పెర్కిట్:** ఆలూర్ సొసైటీలో గురువారం చైర్మన్ తంబూరి శ్రీనివాస్ అధ్యక్షతన మహాజన సభ సమావేశం నిర్వహించారు. సమావేశంలో కార్యదర్శి గత ఆరు నెలల సొసైటీ ఆదాయ, వ్యయాలను చదివి వినిపించారు. అనంతరం పలు అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ రాజేశ్వర్, డైరెక్టర్లు సాయి రెడ్డి, ప్రమోద్, నర్సారెడ్డి, రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

**గౌడ సంఘం నూతన కార్యవర్గం**

**పెర్కిట్:** ఆలూర్ మండల గౌడ సంఘం నూతన కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా అర్జున్ గౌడ్, ఉపాధ్యక్షులుగా రాకేశ్ గౌడ్, మనీష్ గౌడ్, కోశాధికారిగా శ్రీకాంత్ గౌడ్, కార్యదర్శులుగా సాయికృష్ణగౌడ్, సురేశ్ గౌడ్, ఎల్లాగౌడ్ ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గ సభ్యులను గౌడ సంఘం సభ్యులు సన్మానించారు.

**బాధ్యతలు స్వీకరించిన ఎంఈవో**

**ఎడపల్లి:** మండల ఎంఈవోగా కట్ట ఆంజనేయులు గురువారం బాధ్యతలు స్వీకరించారు. పలువురు ఆయనను సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ఎంఈవో సాయిలు, సీహెచ్ సాయిరెడ్డి, గోవర్ధన్, ఎం శ్రీనివాసరావు, బాలేశ్, రామారావు, దత్తాత్రి, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

**బీజేపీ మండల అధ్యక్షుల నియామకం**

**రుద్రూర్:** బీజేపీ సంస్థాగత ఎన్నికల ప్రకియలో భాగంగా రుద్రూర్, కోటగిరి మండలాల అధ్యక్షుల నియామకం చేపట్టారు. బీజేపీ రుద్రూర్ మండల అధ్యక్షుడిగా ఆలపాటి హరికృష్ణ మూడవ సారి, కోటగిరి మండల అధ్యక్షుడిగా ఏముల నవీన్ రెండవ సారి నియమితులయ్యారు. వీరికి పార్టీ సంస్థగత ఎన్నికల అధికారి నియామకపత్రాలను గురువారం అందజేశారు. వీరికి పలువురు అభినందనలు తెలిపారు.

## వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



**పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)**

| | |
|---|---|
| స్క్రీన్-1 – | భవాని వార్డ్-1997(తెలుగు)-12.30; సంక్రాంతికి వస్తున్నాం (తెలుగు)- 3.10 9.00; ఒక పథకం ప్రకారం(తెలుగు)-6.10 |
| స్క్రీన్-2 – | సంక్రాంతికి వస్తున్నాం - 10.00, 1.00, 4.00, 7.00, 10.00 |
| స్క్రీన్-3– | పట్టుదల (తెలుగు) -10.00, 1.10, 4.20, 7.30, 10.40 |
| స్క్రీన్-4 | తండేల్(తెలుగు) - 10.00, 1.05, 4.10, 7.15, 10.20 |

**ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)**

| | |
|---|---|
| స్క్రీన్-1 | తండేల్(తెలుగు)-11.00 1.45 4.40 7.35 10.30 |
| స్క్రీన్-2 | సంక్రాంతికి వస్తున్నాం - 1.30, 7.30 |
| స్క్రీన్-3 | పట్టుదల(తెలుగు)-11.00, 1.40, 4.30, 7.20, 10.10 |

**పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)**

| | |
|---|---|
| స్క్రీన్-1 | సంక్రాంతికి వస్తున్నాం - 10.30, 1.30, 4.30, 7.30, 10.30 |
| స్క్రీన్-2 | పట్టుదల (తెలుగు) - 10.05 1.15 4.25 7.35 10.45 |
| స్క్రీన్-3 | స్కై ఫోర్స్ (హిందీ) - 10.15; డాకు మహారాజు - 1.00, 7.20; దేవా (హిందీ) - 4.05, 10.25 |
| స్క్రీన్ -4 | దేవా (హిందీ) - 10.00, 7.10; స్కై ఫోర్స్ (హిందీ) - 1.15, 10.25; మదగజరాజ (తెలుగు) - 4.00 |

| | |
|---|---|
| లలితామహల్ | తండేల్(తెలుగు)-11.00, 2.00, 6.00, 10.00 |
| దేవి | పట్టుదల (తెలుగు) - 11.00, 2.00, 6.00, 10.00 |
| నటరాజ్ | బాదాస్స్ రవికుమార్(హిందీ)-11.00, 2.00, 6.00, 10.00 |
| విజయ్ | సంక్రాంతికి వస్తున్నాం - 10.30, 2.15, 6.10, 10.05 |

### బంగారం ధరలు (10గ్రాములు)

| | | | |
|---|---|---|---|
| 24 క్యారెట్స్ | 85,300 | వెండి(కిలో) | 98,000 |
| 22 క్యారెట్స్ | 78,717 | | |

– నిజామాబాద్ బిజినెస్

### మాంసం ధరలు

| | | | |
|---|---|---|---|
| చికెన్ | ధరలు (కిలోకు) | డ్రెస్డ్ | 200 |
| | | లైవ్ | 160 |
| స్కిన్‌లెస్ | 240 | మటన్ | 800 |